AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.23/ఎస్.పి/తెలంగాణ తేది: **10-07-2020**

**విశ్వ శాంతి కోసం "సమస్త లోకాః సుఖినో భవంతు" అన్న మహిమాన్విత మంత్రమును సామూహికంగా జపించనున్న మహిళా విభాగ్ సభ్యులు:**

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

స్వామి వారు తరచూ మనందరిచే జపింప చేయు "సమస్త లోకాః సుఖినో భవంతు" అను విశ్వ శాంతి మంత్రాన్ని ఇప్పుడున్న పరిస్థితుల్లో మనందరం ఇంకా ఎక్కువ చేయవలసి ఉన్నదని, అన్ని రంగాలలో మానవాళి ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి, సందిగ్ధత దాటుటకు ఈ విశ్వ శాంతి మంత్రం మాత్రమే నిజమైన సమాధానమని మనం సర్క్యులర్ 21 లో మరొక్క సారి గుర్తు చేసుకున్నాము.

పవిత్ర భావనతో మనందరం ఎల్లప్పుడూ ఈ విశ్వ శాంతి మంత్రాన్ని జపిస్తూ, ప్రతి సభ్యుడు / భక్తుడు జపించేలా ప్రోత్సహించాలని, కనీసం, ప్రారంభ సూచకంగా రాత్రి ౯ గంటలకు జపిస్తున్న సాయి గాయత్రి మంత్రంతో బాటు ౯ సార్లు "సమస్త లోకాః సుఖినో భవంతు" అను ఈ మంత్రాన్ని నవంబర్ ౨౩ వరకు జపించాలని కూడా నిర్ణయించుకున్నాం.

ఈ ఆచరణలో భాగంగా, రాష్ట్ర మహిళా విభాగం వారు 2020 జూలై 19 వ తేదీ, ఆదివారం నాడు ఉదయం 5.30 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు లోక కల్యాణం కోసం 'సమస్త లోకాః సుఖినో భవంతు' అను విశ్వ శాంతి మంత్రాన్ని జపించాలని ముందుకు రావడం హర్షణీయం, అభినందనీయం.

జత పరచిన సమయం ప్రకారం జిల్లాల వారీగా ఈ మంత్రాన్ని ఎవరి ఇంటి వద్ద వారు తగు సమయాన్ని వెచ్చించి 108 మార్లు పాల్గొన్న ప్రతి ఒక్కరు త్రికరణ శుద్ధిగా జపించవలెను.

- రెండవ పేజీ

జిల్లా అధ్యక్షులు, జిల్లా మహిళా విభాగం కో-ఆర్డినేటర్ లు, యువజన కో ఆర్డినేటర్ లు అందరు భక్తులను/సభ్యులను ప్రోత్సహించగలరని మనవి. ఈ కార్యక్రమమును సమితి, భజన మండలి, భజన యూనిట్ల స్థాయికి తీసుకునివెళ్ళి భక్తులందరూ పాల్గొనేలా చూడగలరు.

మహిళా విభాగం వారితో బాటు, తప్పకుండా  వీలైన అందరం కలసి "సమస్త లోకాః సుఖినో భవంతు" మంత్రాన్ని దీక్షతో జపించి స్వామి అనుగ్రహానికి పాత్రులమవుదాం.

ఎల్లప్పుడూ మన దైనందిక జీవితంలో ఈ మహిమాన్విత మంత్రాన్ని జపిస్తూ,  నిరంతర ఆధ్యాత్మిక సాధనగా మలచుకుందాం.

శ్రీమతి సుధ, రాష్ట్ర మహిళా విభాగ్ ఇంచార్జి మరియు శ్రీమతి లక్ష్మికాంతం, రాష్ట్ర సమన్వయకర్త, ఆధ్యాత్మిక విభాగం (మహిళా) కార్యక్రమము రాష్ట్ర వ్యాప్తముగా అన్ని చోట్ల నిర్వహించుటకు అందరిని సమన్వయ పరచెదరు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్

ఓం శ్రీ సాయిరాం

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు - తెలంగాణ

## విశ్వ శాంతి కోసం "సమస్త లోకాః సుఖినో భవంతు" మంత్ర జపము

**తేది: 19/07/2020 ఆదివారము ఉదయము గం.5.30ల నుండి రాత్రి గం.9.00 వరకు**

| క్ర | జిల్లా పేరు | సమయము |
|---|---|---|
| 1 | సిద్దిపేట | 05.30am to 06.00am |
| 2 | ఆదిలాబాద్ | 06.00am to 06.30am |
| 3 | కొమరంభీం | 06.30am to 07.00am |
| 4 | నిర్మల్ | 07.00am to 07.30am |
| 5 | మంచిర్యాల్ | 07.30am to 08.00am |
| 6 | మహబూబ్ నగర్ | 08.00am to 08.30am |
| 7 | నాగర్ కర్నూల్ | 08.30am to 09.00am |
| 8 | వనపర్తి | 09.00am to 09.30am |
| 9 | గద్వాల్ | 09.30am to 10.00am |
| 10 | జగిత్యాల్ | 10.00am to 10.30am |
| 11 | కరీంనగర్ | 10.30am to 11.00am |
| 12 | సిరిసిల్ల | 11.00am to 11.30am |
| 13 | పెద్దపల్లి | 11.30am to 12.00noon |
| 14 | నిజామాబాద్ | 12.00noon to 12.30pm |
| 15 | కామారెడ్డి | 12.30pm to 01.00pm |
| 16 | వరంగల్ - అర్బన్ | 01.00pm to 01.30pm |

| క్ర | జిల్లా పేరు | సమయము |
|---|---|---|
| 17 | వరంగల్ - రూరల్ | 01.30pm to 02.00pm |
| 18 | మహబూబాబాద్ | 02.00pm to 02.30pm |
| 19 | భుపాలపల్లి | 02.30pm to 03.00pm |
| 20 | జనగాం | 03.00pm to 03.30pm |
| 21 | ఖమ్మం | 03.30pm to 04.00pm |
| 22 | భద్రాద్రి | 04.00pm to 04.30pm |
| 23 | నల్గొండ | 04.30pm to 05.00pm |
| 24 | సూర్యాపేట్ | 05.00pm to 05.30pm |
| 25 | యదాద్రి | 05.30pm to 06.00pm |
| 26 | హైదరాబాద్ | 06.00pm to 06.30pm |
| 27 | రంగారెడ్డి | 06.30pm to 07.00pm |
| 28 | మేడ్చల్ | 07.00pm to 07.30pm |
| 29 | వికారాబాద్ | 07.30pm to 08.00pm |
| 30 | సంగారెడ్డి | 08.00pm to 08.30pm |
| 31 | మెదక్ | 08.30pm to 09.00pm |
| | | |